సంపుటి : 04 | సంచిక : 115
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
జనవరి 25, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# వరంగల్ వాయిస్
Evening Daily



8లో..

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పోచమ్మ మైదానం నుంచి ఎంజీఎం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ



వివరాలు2లో..

# అడ్డగోలు దోపిడీ

- ప్రైవేట్ ఆస్పత్రుల ఇష్టారాజ్యం
- సమస్య ఏదైనా పలు రకాల టెస్టులు
- ఎవరికీ అర్థం కాకుండా ప్రిస్కిప్షన్లు
- సొంత ల్యాబ్, మెడికల్ షాపులు
- జేబులు ఖాళీ చేసుకుంటున్న రోగులు

తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్తాడన్నది జగమెరిగిన సత్యం. అందుకే వైద్యో నారాయణో హరి అంటూ డాక్టర్లను దేవుళ్లలో పోల్చుకుంటుంటారు. అయితే ఇది గతం మాట. నేటి ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ కేంద్రాలుగా మారాయి. పరకాల పట్టణంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రోగులను పీల్చి పిప్పి చేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడే ల్యాబ్, మెడికల్ షాపులు ఏర్పాటు చేసి రోగి కాలు బయట పెట్టకుండా వసతులు కల్పిస్తూ వారిని జలగల్లా పీక్కుతింటున్నారు. ఆస్పత్రి యాజమాన్యాలు ఆర్ఎంపీలు, పీఎంపీలు, అంబులెన్స్ ఓనర్లు, డ్రైవర్లను ఏజెంట్లుగా మార్చుకుని పేషెంట్లను ఆకర్షిస్తున్నారు. రోగం ఏదైనా సరే ఆస్పత్రి మెట్లు ఎక్కారంటే చాలు వివిధ రకాల టెస్టుల పేరుతో వారి జేబు గుల్ల కావాల్సిందే. మరి కొన్ని ఆస్పత్రుల్లో ఠాగూర్ సినిమాను తలపించేలా సన్నివేశాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ ఆస్పత్రుల అడ్డగోలు దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు, రోగులు కోరుతున్నారు.

- వరంగల్ వాయిస్, పరకాల



8లో..

## మన జీవితానికి మనమే భద్రత

- ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి
- నాణ్యమైన ఆహారంతో ఆరోగ్యంగా ఉండాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



8లో..

## ఘనంగా ఫ్లాష్ మాబ్

- ఓటర్లను చైతన్యం చేస్తూ కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా జడ్జి నిర్మల గీతాంబా, కలెక్టర్ సత్య శారద



2లో..

## పదేళ్లు ఏం చేశారు..

- ఒక్క వాగ్దానమైనా నెరవేర్చారా
- పనిలేని, పసలేని నాయకులు సమావేశాలు పెడుతున్నారు
- బీఆర్ఎస్, బీజేపీలపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు



2లో..

## ప్రజలను మభ్యపెట్టే ఎత్తుగడలు

- స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభలు
- అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఒక్క హామీ అమలు చేయలే..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

# అడ్డగోలు దోపిడీ

## ప్రైవేట్ ఆస్పత్రుల ఇష్టారాజ్యం



- సమస్య ఏదైనా పలు రకాల టెస్టులు
- ఎవరికీ అర్థం కాకుండా ప్రిస్క్రిప్షన్లు
- సొంత ల్యాబ్, మెడికల్ షాపులు
- జేబులు ఖాళీ చేస్తుకుంటున్న రోగులు

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణం ప్రైవేట్ ఆసుపత్రులకు వ్యాపార కేంద్రంగా మారింది. పలు ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు సంపాదనే లక్ష్యంగా తమ దందాను కొనసాగిస్తున్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు కమీషన్లు ఇస్తూ తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చేసుకుంటున్నారు. రోగి ఆస్పత్రిలో చేరితే యాజమాన్యాలకు పండుగే అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు హాస్పిటల్‌కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్ ద్వారా నాణ్యత లేని మందులను రాయిస్తూ పెద్ద మొత్తంలో లాభాలను అర్జిస్తున్నారు. అవసరమున్నా లేకున్నా కనీసం ఐదు నుంచి పది రకాల మందులు రాసేలా డాక్టర్లమీద యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

### వ్యాపారంగా వైద్యం..

ఎవరికి ఎలాంటి అనారోగ్యం కలిగినా ఆస్పత్రికి వెళ్లడం సర్వసాధారణం. అయితే పరకాల పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్స్ లో అందుతున్న వైద్యం దేవుడెరుగు..అక్కడ మాత్రం అడ్డగోలు దోపిడీ జరుగుతోందంటే వైద్యం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. వైద్యం పక్కా వ్యాపారంగా తయారైన ప్రస్తుత తరుణంలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను డబ్బులు సంపాదించి పెట్టే సాధనంగానే చూస్తున్నారు. రోగం ఏదైనా వివిధ టెస్టుల రూపంలో అందినకాడికి దండుకోవడం పరిపాటిగా మారింది. దీంతో సామాన్య ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి అంటేనే బెంబేలెత్తిపోతున్నారు.

### 30శాతం కమీషన్..


పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులు సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలు, అంబులెన్స్ ఓనర్లు, డ్రైవర్లను ఏజెంట్లుగా మార్చుకుని పేషెంట్లను ఆకర్షిస్తున్నారు. మీరు ఫలానా హాస్పిటల్ కు వెళ్లకుంటే ప్రాణానికే ప్రమాదం అంటూ భయాందోళనకు గురి చేస్తూ పెద్ద మొత్తంలో కమీషన్ ఇచ్చే ఆస్పత్రులకు రోగులను తరలిస్తున్నారు. అయితే రోగులను తీసుకొచ్చిన ఏజెంట్లకు బిల్లులో 30 శాతం కమీషన్ ఇస్తూ రోజులనుంచి దండిగా దోచుకుంటున్నారు. చిన్న జ్వరం వచ్చినా వారిని పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇష్టారీతిన రక్త, మూత్ర పరీక్షలు చేయిస్తూ లేని రోగం అంటగడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

### చేతులెత్తేసిన ఆరోగ్య శాఖ..

రోగి బాధను, భయాన్ని క్యాష్ చేసుకుంటూ వ్యాపార దుక్పదంతో ముందుకు సాగుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై ప్రజలు మండిపడుతున్నారు. అయితే ఆరోగ్య శాఖ అధికారులకు కూడా ప్రైవేట్ అస్పత్రుల నుంచి నెలనెల పెద్ద మొత్తంలో మామూళ్లు అందడంతో వారి నోరు మూగబోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరకాల పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చిరంజీవి ఠాగూర్ సినిమాలో మాదిరిగానే వైద్యం అందుతున్నా అధికారులు మాత్రం స్పందించడంలేదన్న విమర్శలున్నాయి. వైద్యం మాట దేవుడెరుగు రోజుల తరబడి అడ్మిట్ చేసుకుంటూ పేద రోగుల నుంచి పెద్ద మొత్తంలో దండుకుంటున్నారని, తద్వారా రోగుల కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంటుందంటున్నారు. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఆరోపణలు ఎదుర్కొంటున్న హాస్పిటల్స్ పై ఆకస్మిక దాడులు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.










## పదేళ్లు ఏం చేశారు..

- ఒక్క వాగ్దానమైనా నెరవేర్చారా
- పనిలేని, పసలేని నాయకులు సమావేశాలు పెడుతున్నారు
- బీఆర్ఎస్, బీజేపీలపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళలోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టి ప్రభుత్వ పథకాల అమలుకు సిద్ధం అవుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేషన్ కార్డుల ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని వారు ఖండించారు. మీరున్న పదేళ్లలో ఎంతమందికి ఇండ్లు ఇచ్చారు.. ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారని నిలదీశారు. సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి వరంగల్ నగరాభివృద్ధికి ఇస్తానన్న రూ.300 కోట్ల నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉనికి చాటే ప్రక్రియ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు రానున్న రోజుల్లో భూ స్థాపితం కావడం తథ్యం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### కరపత్రం ఆవిష్కరణ..

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాతంత్ర ఆలోచన వేదిక రూపొందించిన డోర్ పోస్టర్, ఓటరు చైతన్య కరపత్రాలను ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఆలోచన వేదిక రాష్ట్ర అధ్యక్షులు తుపాకుల దశరథం, ఉపాధ్యక్షులు మీసాల రమేష్, ప్రోగ్రామ్స్ కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి, జనపసారంగపాణి, గూడెం రమేష్, శ్యామల, దుర్గా దాస్ కాలనీ అధ్యక్షులు నల్లని శ్రీనివాస్, చింతల పాణి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టే ఎత్తుగడలు



- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** ప్రజలను మభ్యపెట్టి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామ సభలు నిర్వహించారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. దావోస్, సింగపూర్ పోయి ఇప్పుడు లక్ష కోట్లు, గతంలో రూ. 40వేల కోట్లు తెచ్చామని ప్రకటిస్తున్న ఆ డబ్బులు ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. మేఘా కృష్ణా రెడ్డి ఉండేది ముఖ్యమంత్రి ఇంటి పక్కనే అయినప్పటికీ సిగ్గులేని రేవంత్ రెడ్డి ఆయన ద్వారా కోట్ల రూపాయల ప్రాజెక్టులు తెచ్చామని ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. పోలీసులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. వాళ్ళతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారన్నారు. అయితే అధికారులు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణా ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. గ్రామ,వార్డ్ సభలు, దరఖాస్తులు, సర్వేల పేరిట కాంగ్రెస్ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గతంలో మన జిల్లాలో పనిచేసిన ఉన్నతాధికారిణి పమేలా సత్పతిని ఒక మహిళా అధికారి అని చూడకుండా దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ..జిల్లా మంత్రి కొండా సురేఖ గ్రామ సభలకు హాజరు కాకుండా గుమాస్తలను పెట్టుకొని వ్యవస్థను నడిపిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ లో రెండు, మూడు షాపింగ్ మాల్స్ కూలగొట్టి ఆరంభ శూరత్వం ప్రదర్శించి..సెటిల్ మెంట్ అనంతరం మళ్ళీ ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు పరదాలు అడ్డు కట్టి నడిపిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ సభలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. రాష్ట్రంలో ఒక్క లబ్దిదారుడిని కూడా ఎంపిక చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లు, మాజీ చైర్మన్ లు, కార్పొరేటర్ లు, నాయకులు పాల్గొన్నారు.

# పరకాలను ధ్వంసం చేసిందే చల్లా ధర్మారెడ్డి

◆ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎంతో ప్రాముఖ్యం కలిగిన పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక, మొరం దందాలు చేసి దోచుకుని, దాచుకున్న వ్యక్తే పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శవయాత్ర, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనాడు పరకాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ధర్మారెడ్డి తన సొంత కాంట్రాక్టుల కోసం ప్రతి గ్రామంలో ఇసుక, మొరం దందా నడిపారని విమర్శించారు. పరకాల పట్టణంలో కనీసం మూడు దళిత కాలనీలను అభివృద్ధి చేయలేదని, వాటికి సీసీ రోడ్లు, సైడ్ కాలువలు కూడా నిర్మించలేదని తెలిపారు. శిలాఫలకాల ధ్వంసం చేసే చరిత్ర ధర్మారెడ్డి దేనని అన్నారు. పరకాలను వ్యాపార, వాణిజ్య పరంగా దెబ్బతీసింది ధర్మారెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుక్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, బండి రాణి సదానందం, మార్క ఉమా రఘుపతి, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, మడికొండ సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, చిన్నల గొనాథ్, దార్న వేణుగోపాల్, ఒంటెరు, శ్రవణ్, పబ్బ శ్రీనివాస్, మెరుగు శ్రీశైలం, దుబాసి వెంకట స్వామి, ఎండీ జాఫర్ రిజివి, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, బుర్ర రాజమౌళి, పోరండ్ల వేణు, గడ్డం శివ, లక్కం వసంత శంకర్, దాసరి భిక్షపతి, మంద నాగరాజు, ఎండీ అలీ, బండారి కృష్ణ, వెలదండి సురేష్, అల్లం రఘు నారాయణ, నలబోల కృష్ణయ్య, ఇనుగాల రమేష్, పసుల విజయ, భద్రయ్య, కోమల, షఫీ, మచ్చ సుమన్, ఆలేటి రాజు, బొచ్చు బాబు, గోవిందా సురేష్, బొచ్చు రవి, గొట్టే రమేష్, ఉడుత సంపత్ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, బూత్ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద బీఎస్ ఆర్కేఎస్ చలో అంజయ్య భవన్ హైదరాబాద్ ధర్నా పోస్టర్లను శనివారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంచార్జి పంకెర్ల కుమారస్వామి, జిల్లా కోశాధికారి జెరిపోతుల భిక్షపతి, కాజీపేట మండల అధ్యక్షుడు చిక్కుడు సాయిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పోరాడి తెచ్చుకున్న వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు కంపెనీలకు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బీఎస్ ఆర్కేఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్నా పిలుపు మేరకు ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర కార్మిక శాఖ అంజయ్య భవనం ముందు మహా ధర్నాకు భవన నిర్మాణ 10 రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, మన దమ్ము, మన సత్తా చూపించి, మన సంక్షేమ బోర్డు కాపాడుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, సంపత్, ఎల్లేష్, నరేష్, ఉదయ్, కొంరయ్య, ఎల్లయ్య, బుగిలమ్మ, రాజమ్మ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## చల్లా దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా పారదర్శకంగా చేస్తున్న తరుణంలో గ్రామసభల్లోకి బీఆర్ఎస్ కార్యకర్తలను పంపి గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా బీఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ధర్మారెడ్డి చేసింది ఏమీ లేదని, తన సొంత ఆస్తులు పెంచుకోవడం పైన దృష్టి పెట్టారన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమికొడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార స్వామి, కాంగ్రెస్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, పాడి తిరుపతిరెడ్డి, వీర్ల చిన్ని, కుసుమ రాజయ్య, పేర్వాల భాస్కర్, వాంకె రాజయ్య, దుప్పటి సదానందం, చాడ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఓటర్ల ర్యాలీ




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడికూడ మండల డిప్యూటీ తహసీల్దార్ రావులపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులను, యువతి, యువకులను చైతన్య పరిచారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చసుదర్శన్ మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ రావులపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ పరిధిలోని సీఎస్ఐ కాలనీ ఒకటో వార్డులో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, తెలంగాణ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి, పరకాల మాజీ శాసన సభ్యుడు మొలుగూరి భిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పరకాల పట్టణంలోని అన్ని కుల సంఘాల నాయకులు, వార్డు ప్రజలు, యువకులు పాల్గొంటున్నారు. కాబట్టి ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

# రతన్ టాటాను స్ఫూర్తిగా తీసుకోవాలి

➲ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ రవి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ అనే నినాదంతో హనుమకొండలోని టాటా ఏఐఏ వరంగల్ బ్రాంచ్ కార్యాలయం వద్ద అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ రవి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు వరకు సుమారుగా 300 మంది అడ్వైజర్స్, లీడర్స్, బ్రాంచ్ మేనేజర్ తో ర్యాలీ నిర్వహించారు. ఇందులో టాటా ఏఐఏతో ఉన్న జెండాలతో, టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డీడీఓఏ వేముల వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ ర్యాలీకి బ్రాంచ్ మేనేజర్ కోయాడ లక్ష్మయ్య, ట్రైనింగ్ మేనేజర్ గంధమాల ప్రవీణ్ కుమార్, మేనేజర్స్ గరిపెల్లి శ్రీనివాస్, పెంచాల అశోక్, మామిడాల అనిల్, పార్ట్నర్ నిషాత్ నజీన్, సీబీఏలు, ఇంద్రాల సాంబశివరావు, తిరునహరి శోభారాణి, కదారి కళ్యాణి, ఎలగం శ్రీలత, గోపరాజు వీరేశం, ఎస్ బీఏలు పొదిల్ల సాయిబాబా, రాజేందర్ రక్షని, గోప్ప లింగారెడ్డి, అల్లూట్ల రజిత, భూపతి రవీందర్, ఎలిగేటి సునీత, రాపోలు సత్యనారాయణ, బీఏలు నాడె అమర్ నాథ్, పానుగంటి మురళి కృష్ణ, తంగేళ్లపల్లి శివ లీల, బరుపటి సంపత్ కుమార్, కాందడి అశోక్ రెడ్డి, వెలిశాల సతీష్, తాడబోయిన విజయ్ కుమార్, గాదె మహేందర్, గుండు సుమతి, పులి లావణ్య, నల్ల గోపి, పైడాకుల రమేష్, టీం లీడర్స్, అడ్వైజర్స్ పలువురు పాల్గొన్నారు. అనంతరం రతన్ టాటా స్ఫూర్తితో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు ఈవీ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ దివంగత చైర్మన్ రతన్ టాటా స్ఫూర్తితో సమాజ శ్రేయస్సు కోసం టాటా గ్రూప్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అలాగే జాతీయ ఓటర్ నమోదు దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది రక్తదానం చేశారు. ఇందులో రెడ్ క్రాస్ సిబ్బంది డాక్టర్ టి.మదన్మోహన్రావు, సురేష్, కల్పన, స్వప్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చింతల అనితకు ఉత్తమ బూత్ లెవెల్ అవార్డు




**వరంగల్ వాయిస్, నడికూడ :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నడికూడ మండల పరిధిలోని ధర్మారం(ఇప్పలపల్లి) గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ చింతల అనిత జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ బీఎల్ఓగా, మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ ఉత్తమ సూపర్ వైజర్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అనిత మాట్లాడుతూ అవార్డుకు సహకరించిన మండల తహసీల్దార్ నాగరాజు, సూపర్ వైజర్లు, తోటి బీఎల్ఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తమ సూపర్ వైజర్ అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

## ➲ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరూ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తైన వారికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, వీరబ్రహ్మ చారి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయంలో హెరిటేజ్ వాక్



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల అపురూప శిల్పకళా వైభవశాల గణపేశ్వరాలయ సముదాయం కోటగుళ్లలో సేవ టూరిజం అండ్ కల్చర్ సొసైటీ టార్చ్ సంస్థ సంయుక్తంగా శనివారం జనవరి 26 జాతీయ పర్యటక దినోత్సవం నిర్వహించారు. సేవా టూరిజం కల్చర్ సొసైటీ టార్చ్ సంస్థ సభ్యులు ప్రాంగణంలో గణపేశ్వరాలయం ప్రాంగణంలో హెరిటేజ్ వాక్ చేశారు. గణపేశ్వరాలయం సందర్శించిన పర్యాటకులకు పర్యాటక దినోత్సవం గురించి తెలిపారు. కాగా సేవ టూరిజం అండ్ కల్చర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, టార్చ్ సంస్థ అధ్యక్షుడు అరవింద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి 50 మంది నిపుణులైన చిత్రకారులు వచ్చి గణపేశ్వరాలయంతో పాటు దాని విగ్రహాలను పెన్సిళ్లతో చిత్రాలు వేశారు. ఈ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కలిగించినట్లు చిత్రకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురాతన శాఖ అధికారులు ఏడీ మల్లు నాయక్, కట్ట శ్రీనివాస్, శేష బ్రహ్మం, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ లీడర్లు నాగపురి శ్రీనివాస్, మామిళ్ల మల్లికార్జున్, ఎల్లయ్య, ప్రశాంత్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జిగా పులి సోమయ్య మాదిగ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 2004 నుంచి నేటి వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు అనేక పదవులు పొంది మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం అంతిమంగా ఎస్సీ వర్గీకరణ లక్ష సాధనలో నిరంతరం భాగస్వామ్యమైన పులి సోమయ్య మాదిగను మహాజన సోషలిస్ట్ పార్టీ ( ఎంఎస్పీ) మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జిగా ఎన్నికయ్యారు. ఇంత పెద్ద బాధ్యతను తనకు అప్పగించిన గుగ్గిళ్ల పీరయ్య మాదిగకు, తనకు సహకరించిన జిల్లా నాయకత్వం, మహిళా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నారులకు అయిలి మారుతి చేయూత



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని దుబ్బగూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన అట్టెం రఘుపతి మేస్త్రి పని చేస్తూ భార్య పిల్లల్ని పోషించుకునే వాడు. గత కొన్ని నెలల నుంయి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మూడు రోజుల క్రితం మరణించడంతో అతనికి ఇద్దరు చిన్న పిల్లలు అనాథలుగా మారారు. దీంతో ఆ నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3000 ఆర్థిక సాయం చేశారు. ఇద్దరి పిల్లల చదువులకు సహాయక సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సంబరాతి పోషణ, యూత్ ఇంచార్జి చింతకింది రాజు, బల్ల సంపత్, నేన్నెల రాకేష్, అట్టెం రాజేందర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఏకశిలలో జ్ఞానోదయ వేడుకలు



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** మండల పరిధిలోని పున్నేల్ క్రాస్ రోడ్ లోని ఏకశిల ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఈ టెక్నో ప్రైమరీ స్కూల్ లో నిర్వహించిన జ్ఞానోదయ వేడుకలో (Enlightment celebta-tions)కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే  నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.  లుత స్కూల్ యాజమాన్యం వారు పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్.సీ.సీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం స్కూల్ విద్యార్థుల చేత నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నేను గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ ప్రజల కోసం విద్య, వైద్యం, క్రీడలు, రైతుల కోసం నిత్యం కృషి చేస్తున్నానన్నారు. అలాగే విద్యార్థి, విద్యార్థినీలు ఉపాధ్యాయులకు, తల్లితండ్రులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏకాశిలా గ్రూప్ సంస్థ ల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తొర్రూరు కౌన్సిలర్లకు సన్మానం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక మున్సిపాలిటీ కౌన్సిల్లర్లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా సన్మానించారు.  కౌన్సిలర్ల పదవి కాలంలో రేపటి ఆదివారంతో ముగియనున్న సందర్భంగా తొర్రూరు మండల పార్టీ కార్యాలయంలో వారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, పసుమర్తి సీతారాములు, పొనుగోటి సోమేశ్వర రావు, ఇన్నమనేని శ్రీనివాసరావ్, కుర్ర శ్రీనివాస్, రవి, జై సింగ్, జిల్లా, మండల, టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాజిదా బేగంకు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** జాతీయ ఓటర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆత్మకూర్ మండల కేంద్రంలో బీఎల్ఓగా ఉత్తమ సేవలందించినందుకు గాను ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సాజిదా బేగం బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ రామ్ రెడ్డి ఎన్నికల అధికారుల గణేష్ చేతుల మీదుగా సాజిదా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా సాజిదా బేగం మాట్లాడుతూ తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందని తనకు సహకరించిన ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి, అంగన్వాడీ సూపర్ వైజర్లు, టీచర్లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# అలరిస్తున్న ఎగ్జిబిషన్-2025

### ◆ ప్రత్యేక ఆకర్షణగా లేజర్ అండ్ మ్యూజికల్ ఫౌంటైన్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ మహ నగరంలో లేజర్ అండ్ మ్యుజికల్ ఫౌంటైన్ ఎగ్జిబిషన్-2025 ఆహుతులను అలరిస్తోంది. చిన్నారులు, పెద్దలను అందరిని ఆకర్షించేలా హణుమకొండ హయగ్రీవాచారి మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వసతులు కల్పించారు. మహ నగరంలో మొట్టమొదటి సారిగా మైసూర్ ప్యాలెస్ ముఖద్వారంతో లేజర్ షో అడ్ మ్యుజికల్ ఫౌంటెన్ ఏర్పాటు చేయడంతో పిల్లలు, వారి తల్లిదండ్రులు సందర్శించి అద్భుతమైన మదురాభూతిని పొందుతున్నారు. పిల్లలకు మరింత ఎక్సైట్మెంట్ పెద్దలకు ఉల్లాసంతో పాటు కుటుంబ సభ్యులందరికి సరదానుభూతి ఇచ్చే ఎమ్యూస్మెంట్ ఎగ్జిబిషన్ ఇప్పుడు అందరిని పిలుస్తోంది. మహిళల కోసం వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన గృహోపకరణ వస్తువులు, కళంకారి బెడ్షీట్స్, హ్యాండి క్రాఫ్ట్, జ్యూవెల్లరీ ఐటమ్స్, హ్యాండ్ బ్యాగ్స్, మొదలైన వెరైటీలతో ఏర్పాటు చేసి స్టాల్స్ ఇక్కడి పత్యేకత. ఇంకా కొలంబస్, జెంట్ వీల్, క్రాస్ వీల్, బ్రేక్ డ్యాన్స్, డెవిల్ హౌజ్వంటి అనేక రకాల ఎమ్యూజ్మెంట్ పిల్లలను ఆనందానుభూతులకు లోను చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కుటుంబ సమేతంగా విచ్చేసి ఇక్కడ సంతోషంగా గడపడానికి ఎగ్జిబిషన్ మేళా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ◆ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన వాకర్స్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వాకర్స్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా రంగీలా మైదానం గ్రౌండ్.. స్మార్ట్ సిటీకి ఎంపికైన కూడా కనీసం అభివృద్ధికి ఇంకా నోచుకోవడం లేదని, రోజు మహిళలు, పురుషులు ఎంతోమంది వాకింగ్ చేస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం ఓపెన్ జిమ్, టాయిలెట్స్ సౌకర్యాలు కూడా లేవని మంత్రికి వాకర్స్ అసోసియేషన్ వారు ఒక వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి స్పందించి తప్పకుండా అతి త్వరలో అభివృద్ధి పనులు జరిగే విధంగా కాంట్రాక్టర్ తో, అధికారులతో మాట్లాడి రంగలీలా మైదానం అభివృద్ధి పరిచేందుకు సహకరిస్తానన్నారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులు మేడిది మధుసూదన్, కత్తెరశాల వేణుగోపాల్, కస్తూరి రాజు, వంగరి కోటేశ్వర్, బండి రాజమణి, గుడిమళ్ల మోహన్, సిరంగి రాజ్ కుమార్, కడారి కుమార్, బైరి నాగరాజు, తాళ్ల కుమార్, రణం శ్రీనివాస్, గుర్రపు కిరణ్, నరిగేగి లక్ష్మణ్, దేవర రాజేందర్, గై గోపాల్ పాల్గొన్నారు.

## రోగుల ప్రాణాలతో వైద్యుడి చెలగాటం

**వరంగల్ వాయిస్, మేడ్చల్ :** హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బాలానగర్, రాజు కాలనీలో డాక్టర్ నరేందర్ రెడ్డి తన వద్దకు చికిత్స కోసం వచ్చిన ఒక దళిత రోగికి అవసరం లేకపోయిన సెలైన్ పెట్టి ఒక రెండు యాంటీ బయాటిక్స్ ఇస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాడు. అతడికి సన్నిహితంగా ఉంటున్న ఒక మెడికల్ షాప్, డయాగ్నొస్టిక్ సెంటర్ వద్దకు పేషంట్స్ పంపిస్తూ కమిషన్ తీసుకొని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. కాబట్టి, సదరు ఆర్ఎంపీపై MAYS రాష్ట్ర అధ్యక్షుడు బీఆర్కే బుట్టి మహర్ డీఎంహెచ్ఎంకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీనిపై డీఎంహెచ్ఓ తగిన చర్యలు తీసుకొని ఎంబీబీఎస్ అర్హత లేకున్నా వైద్యం చేస్తున్న డాక్టర్ నరేందర్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీఐ పోస్టర్లను ఆవిష్కరించిన చికోటి ప్రవీణ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతిలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తులకు అండగా ఉంటా

## ➲ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేరు సంఘం, వరంగల్ జిల్లా- 2025 క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మేరు కులస్తుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటకు సహాయపడతానన్నారు. అలాగే వరంగల్ రంగశాయిపేటలో మేరు కులస్తుల ఆధీనంలో ఉన్న శ్మశాన వాటిక స్థలంలో మేరు కులస్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ ను రూ.50 లక్షలతో మంజూరు చేసి, భవనం నిర్మిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మేరు, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, భోలకొండ రవితేజ, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్, జిల్లా లీగల్ అడ్వైసర్ రాయబారపు భిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ లక్ష్మీ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాళ్ల దయాకర్, వరంగల్ పట్టణ అధ్యక్షులు వోడపల్లి వీరన్న, వరంగల్ మండల అధ్యక్షుడు సోమ మధు, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి సుధాకర్, జిల్లా నాయకులు సోమ శివకుమార్, ఓడపల్లి చక్రపాణి, ఓడపల్లి గోవర్ధన్, కీర్తి రాజేంద్రప్రసాద్, గూడూరు సతీష్, సోమ అశోక్, గట్ల శ్రీనివాస్, గట్ల సతీష్, గట్ల వాసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఏడీతో రైతుల వాగ్వాదం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మానుకోట జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఏవో మురళిమోహన్ తో చిల్కోడు గ్రామంలో రైతులు శనివారం వాగ్వాదం చేశారు. డోర్నకల్ మండలంలోని చిల్కోడు, తెల్లబండ తండా, బుర్గపాడు గ్రామ మిర్చి రైతులు ఇదే గ్రామ పెస్టిసైడ్స్ విక్రయ దుకాణంలో పై మందులు కొనుగోలు చేసిన వారి పంటలపై వాడారు. మొదలు వాడిన మందులు పని చేయగా రెండవ సారి వాడిన మందులు పని చేయకపోవటంతో అవి నకిలివి అని రైతులు ఆందోళన చేశారు. వీటి వాడకం వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళనకు దిగారు. దీనిపై స్పందించిన అధికారులు దుకాణాలలో లభ్యమైన కొన్ని పై మందులను ల్యాబ్ కు పంపించి దుకాణాలకు సీజ్ చేశారు. అయితే శనివారం సీజ్ చేసిన దుకాణంలో తిరిగి తెరిపించారు. విషయం తెలుసుకున్న గ్రామ రైతులు ల్యాబ్ పంపించిన రిపోర్టు రాకముందే దుకాణాలను తిరిగి తెరిపించడంపై ఆక్షేపణ తెలిపారు. ఇందులో ఉన్న మందులను వాడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆగ్రహించారు. రైతులకు కలిగిన నష్టానికి పరిష్కారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేని అధికారులు తిరిగి దుకాణాన్ని బంద్ చేయించి వచ్చిన దారి పట్టారు.

## బీఆర్ఎస్ నేతల ధర్నా



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో శనివారం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక విధానాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మహమ్మద్ లాల్, జుబేదా, సీనియర్ మండల నాయకులు ప్రభుదాస్, దంతూరి బాలరాజు, విజయ్, రమేష్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పలువురికి ఉత్తమ అవార్డులు



**వరంగల్ వాయిస్, దామెర :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ ఆఫీసర్ చేతుల మీదుగా 104 పరకాల అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పలువురు అధికారులు, అంగన్ వాడీ టీచర్లు ఉత్తమ అవార్డు లు అందుకున్నారు. ఉత్తమ ఏఈఆర్ఓగా దామెర మండల తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఉత్తమ సూపర్ వైజర్ గా మురళి జూనియర్ అసిస్టెంట్, పులుకుర్తి ఆశ వర్కర్ రమణ గ్రామ ఉత్తమ బీఎల్ ఓగా అవార్డు అందుకున్నారు.

## గ్రామ సభలకు ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ప్రజాపాలన గ్రామ సభలకు ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన వస్తుందని కాంగ్రెస్ జిల్లా నేత సాయిలి ప్రభాకర్ తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. కాబట్టి ప్రజలు గ్రామ సభల్లో ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారాలను మానుకోవాలి సాయిలి ప్రభాకర్ ప్రతిపక్ష నాయకులకు హితవు పలికారు.

# మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయూ) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ప్రధాని కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, కార్యవర్గ సభ్యులు నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కౌడగానీ మోహన్ రావు, కమలాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యను కలిసిన టుంగుటూరి రాజేష్ ఖన్నాగంగపుత్ర



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** విద్యానగర్ లో రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ అందజేశారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ సాంప్రదాయ మత్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్న గంగపుత్ర కులస్తులను ఎంబీసీ అత్యంత వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చుటకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# గంజాయి అమ్మకం దారుల అరెస్టు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని అన్నారం గ్రామ శివారులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గంజాయి అమ్మకందారులైన ఇద్దరు వ్యక్తులను పర్వతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం పోలీసు పెట్రోలింగ్ లో భాగంగా అన్నారం శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా సూర్యాపేట జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు మండవ సాయి, కూరపాటి ఎల్లయ్యలు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. వీరు ఇరువురు ఒరిస్సాకు చెందిన దత్తు అను వ్యక్తి దగ్గర రెండు కిలోల గంజాయిని పదివేలకు కొని ఒక కిలోకి 25000 రూపాయలకు అమ్ముతున్నట్లు వీరి దగ్గర నుండి సమాచారం సేకరించారు. వీరి నుండి 2 కిలోల 65 గ్రాముల ఎండు గంజాయి, రెండు బైకులు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, తెలిపారు. తనిఖీలో కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

**➲ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా శనివారం పర్వతగిరి మండల పరిధిలోని రావూరు గ్రామ ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో వాసంతి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకటస్వామి, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి, సీనియర్ నాయకులు రతన్ రావుతో పాటు మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హన్మంతాపూర్ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**వరంగల్ వాయిస్, నర్మెట :** మండలంలోని హనుమంతపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో వైటెక్ సొల్యూషన్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు గత 14 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం సేవ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 40 వేల విలువగల 100 లీటర్ల వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ కు వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ప్రతి సంవత్సరం అందించడం కోసం సిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు వెలుగండి శ్రీనివాస్, జొన్నాల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అనూష, శ్రావ్య, రోహిత, బిందు ఉపాధ్యాయులు మినులాపురం పవన్, మమత, విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టబోయిన రాజు, రజనీకాంత్, విజయ్, ఆంజనేయులు, రమేష్, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రహదారిపై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ధర్మారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దుర్శెట్టి భిక్షపతి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన పరకాలలో ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భూ కబ్జాలు చేసి, రాబందుల్లాగా ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లింగయ్య, రవి, రతన్, హరీష్, శంకర్, కిరణ్, రాజేందర్, రవికుమార్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, ములుగు :** నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి డివైఓ చింతల అన్వేష్ సూచన మేరకు యూత్ వలంటీర్ ఏశపోయిన పురుషోత్తం యాదవ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువతకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత భవిష్యత్తు భారతాన్ని నిర్మించేవారని, కాబట్టి ఓటు అమ్ముకోకుండా, ఎన్నికల్లో ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజా పోరాటాల యోధుడు తీగల సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రజా పోరాటాల యోధుడు మహబూబాబాద్ నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు పోరాట స్ఫూర్తితో పోరాటాలు చేసి ప్రభుత్వాలను మేల్కొలిపి నిరుపేద ప్రజలకు మేలు జరిగేలా చూస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ప్యానెల్ స్పీకర్ కూనంనేని సాంబశివరావు అన్నారు, సీపీఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ శ్రేణుల భారీ ర్యాలీ నిర్వహించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, మహబూబాబాద్ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు విగ్రహాన్ని ఎంపీ బలరాం నాయక్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రు నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథితో కలసి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి అరాచక నిరంకుశత్వ రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన తీగల సత్యనారాయణ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, సీపీఐ శ్రేణులు భారీ సంఖ్యలో



# ఊహించనంతగా..


నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.




# ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు

బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండిరచారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడిరచింది. హారో వూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది.

# ఆకట్టుకుంటున్న అదితి ఫోటోలు



స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహో జతకట్టింది. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.





## రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకొచ్చింది.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నితిన్

టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.




# మన జీవితానికి మనమే భద్రత




- ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి
- నాణ్యమైన ఆహారంతో ఆరోగ్యంగా ఉండాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, ములుగు :** రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాలు జరుగకుండా మన జీవితానికి మనమే భద్రత కల్పించుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3కే రన్ ను సాధన స్కూల్ నుంచి ములుగు బస్టాండ్ వరకు అక్కడి నుంచి తిరిగి సాధన స్కూల్ వరకు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా జీవించాలన్నారు. అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం, రాంగ్ రూట్ ప్రయాణాలతోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో టాస్క్ శిక్షణ కేంద్రం..

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు ప్రతిభ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి జిల్లాలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప వరంగా ఉందని, కష్టంలో వచ్చిన విజయం జీవితాంతం సంతోషాన్నిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ, పరిజ్ఞానం పెంపొందించుకోవడం కోసం ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను కలెక్టర్ దివాకర్ టీఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రీజినల్ సెంట్ హెడ్ ఇ.నవీన్‌రెడ్డి, క్లస్టర్ మేనేజర్ ఎం.సుధీర్, రిలేషన్ షిప్ మేనేజర్ ఎం.రామకృష్ణ, సెంటర్ మేనేజర్ కె.మురళీకృష్ణ, సంబంధిత అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పోచమ్మ మైదానం నుంచి ఎంజీఎం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుంచి ఎంజీఎం వరకు నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీని వరంగల్ పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హెల్మెట్ లను అందజేశారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాలపై మంత్రి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

### 42వ డివిజన్ లో మంత్రి పర్యటన..

నగరంలోని 42 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు కందగట్ల హరిత భర్త కోటేశ్వర్ మృతి చెందడంతో శనివారం మంత్రి కొండా సురేఖ రంగశాయిపేటలోని వారి నివాస గృహానికి విచ్చేసి మృతదేహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కందగట్ల హరిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. వారికి ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా చూస్తానని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. అనంతరం 42 వడివిజన్ బైపాస్ రోడ్ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఆమె సందర్శించి కళాశాల ఆవరణతో పాటు, డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ లను తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల డిగ్రీ కళాశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున ఈ కళాశాలకు ప్రభుత్వ భూమిని కేటాయించి సొంత భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థినిలు అందరూ చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలావరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విరాటి రాధికతోపాటు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్లాష్ మాబ్




- ఓటర్లను చైతన్యం చేస్తూ కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా జడ్జి నిర్మల గీతాంబా, కలెక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా యంత్రాంగం నిర్వహించిన 5వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో ఏవీవీ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధిక, కోడిమల శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాలంటీర్లు ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా 'ఫ్లాష్ మాబ్' ఓటర్ సింబల్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రూపొందించిన ఓటర్ చైతన్య కరపత్రాలను వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబా, జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆహుతులను ఆకర్షించిన ఫ్లాష్ మాబ్ నిర్వహించిన వాలంటీర్లను, ప్రోగ్రామ్ అధికారులైన రాధిక, కోడిమాల శ్రీనివాసరావులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజల్ని చైతన్యపరిచి వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవడమే లక్ష్యం అన్నారు. నిజాయితీ, సేవాగుణం కలిగిన మంచి వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సంజీవ, అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.అనిత, సీనియర్ వాలంటీర్లు రాకేష్, దివ్య, ఎండి ఫయాజ్, దేవిశ్రీప్రసాద్, సాత్విక్, చిరంజీవి, రాజకుమార్, రాజశ్రీ, కరిష్మా, ఇందుమతి, మన్మిత, నికిత తదితరులు పాల్గొన్నారు.




# గంగపుత్ర డైరీ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని వరంగల్ వాయిస్ దినపత్రిక కార్యాలయంలో శనివారం వరంగల్ వాయిస్ సాయంకాల దినపత్రిక ప్రధాన సంపాదకుడు, వర్ధమాన రచయిత గడ్డం కేశవ మూర్తిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీని అందచేశారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుచూ వరంగల్ వాయిస్ సాయంకాలం దినపత్రికలో ప్రజా సంబధిత వార్తలు ప్రచురించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ పాత్రికేయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com